# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 30 ఏప్రిల్ ,2024,పేజీలు 05


## సెక్టార్ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**



లోక్ సభ ఎన్నికలు –2024లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్ లతో కలిసి సెక్టార్ అధికారులు, తహశిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా సందర్శించాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కల్పించవలసిన మౌలిక వసతులపై పర్యవేక్షించాలని, త్రాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, గర్భిణులు, దివ్యాంగులు, వయోవృద్ధుల కొరకు ర్యాంపులు, వేసవికాలం అయినందున నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, దివ్యాంగుల కొరకు వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషన్ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు విధులు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి, రెండవ ఈ వి ఎం రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, లోక్ సభ ఎన్నికల కొరకు ఈ.వి.ఎం.ల కమిషన్ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని, ప్రతి ఈ వి ఎం పనితీరును పరీక్షించాలని తెలిపారు. ఓటరు స్లిప్పులు ఓటర్లకు అందజేసే విధంగా చూడాలని, షాడో పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన వసతులపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, సహాయక పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించే విధంగా చూడాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఫర్నిచర్ సరిపడా ఉండాలని, సెక్టార్ అధికారులు ఎన్నికల అధికారుల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, 29 ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్**




వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఇంటికి నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర అధికారులతో వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం పూర్తి అయ్యే వరకు ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించే విధంగా అధికారులు సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీ సమస్యలపై వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఓ.హెచ్.ఎస్.ఆర్. ట్యాంకులు, పవర్ బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించి, పరీక్షించి త్రాగేందుకు ఉపయోగపడే నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీలోని బోర్‌వెల్‌లు, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలని, బోర్‌వెల్‌ల పనితీరు, పైప్‌లైన్ల లీకేజీలపై నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రతి గ్రామాన్ని, ఆవాసాన్ని సందర్శించాలని, నీటి ఎద్దడి ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. లోక్ సభ ఎన్నికల దృష్ట్యా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు చేపడుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల పనులు వేగవంతం చేయాలని, ర్యాంపులు, త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఇతర పనులను వారం లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ఈ ఈ వెంకటపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### ... జిల్లా పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు జాదావార్ వివేకానంద్

**నిర్మల్ ప్రతినిధి,ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్**



తనిఖీ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు జాదావార్ వివేకానంద్ ఆదేశించారు. సోమవారం జిల్లాలోని చించోలి (బి), గంజాల్, కొండాపూర్ లలో గల తనిఖీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీ చేసే అన్ని వాహనాలను వీడియో రికార్డింగ్ చేయాలని అన్నారు. అనుమతి పత్రాలు లేని 50 వేలకు మించి నగదును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలపై ప్రజలకు ఏవైనా ఫిర్యాదులు, సందేహాలుగాని ఉన్నట్లయితే తన మొబైల్ నంబరు 8143876383 కు సంప్రదించవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఆదిలాబాద్ లోని పెన్ గంగా అతిథి గృహంలో ప్రతీరోజూ ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్యలో నేరుగా కలిసి ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు.



## ఆదిలాబాదు లోకసభ మైక్రో అబ్జర్వర్స్‌ల కేటాయింపు

**ఆదిలాబాదు టౌన్,ఏప్రిల్29,సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్లమెంట్ నియోజక వర్గాల వారిగా మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్‌ను సాదారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజర్షి షా ఆధ్వర్యంలో కేటాయించడం జరిగింది. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సోమవారం మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని. అదిలాబాద్ పార్లమెంటరీ సెగ్మెంట్ల వారిగా అదిలాబాద్ 14,బోథ్ 30, ఆసిఫాబాద్ 24, సిర్పూర్ 16, నిర్మల్,30,ఖానాపూర్ 49,ముదోల్ 27 మొత్తం 190 మైక్రో అబ్సర్వర్స్,(యాదృచ్ఛికరణ)ద్వారాకేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, అదిలాబాద్, నిర్మల్, కొమురం భీమ్ ఈడిఎంలు, జిల్లా విద్యా శాఖ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



## సీఎం సభ విజయవంతం చేయాలి
### - నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాంనాయక్



**జైనూర్ ఏప్రిల్ 29 సూర్య మేజర్ న్యూస్**

సీఎం సభ విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యంనాయక్ అన్నారు. సోమవారం జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్, పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం సభ విజయవంతం చేయాలని పలు సూచనలు చేశారు. గడప గడప కు వెళ్లి ప్రచారం చేసి ఎంపీ అభ్యర్థి సుగుణక్క ను గెలిపించే దిశగా పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కో అప్షన్ సభ్యులు ఫేరోజ్ ఖాన్, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పేందుర్ ప్రకాష్, మాజీ ఎంపిటిసి రాథోడ్ రమేష్, సుద్దాల శ్రీనివాస్, కుంరా భుజంగ్ రావ్,సుద్దాల ఆనంద్, గెడం గోపిచంద్ గూడా మామ్డా, పాల్గొన్నారు.

## ఓటర్లకు ఓటర్ల స్లిప్పులు పంపిణీ..బిఎల్ఓ గివింద్



**జైనూర్ ఏప్రిల్ 29 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కేంద్రంలోని ఇలియాస్ నగర్ వార్డ్‌లో ఉన్న ప్రజలకు. ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం అయినా ఓటర్ స్లిప్పులను స్థానిక బిల్ ఓ గోవింద్ ఇలియాస్ నగర్ వార్డ్ ఉన్న అన్ని ఓటర్ లోకు ఓటర్ స్లిప్పులను పర్యటించారు.అనంతరం ఆ వాడలో ఉన్న ఓటర్లకు ఓటర్ల స్లిప్పులను అందజేశారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఓటర్లు ఉన్నారు.

## బాదనకుర్తి చెక్ పోస్ట్ వద్ద నగదు సీజ్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని బాదనకుర్తి చెక్ పోస్ట్ వద్ద సోమవారం ఎస్ ఎస్ టి టీమ్ వారు వాహనాలను చెకింగ్ చేస్తుండగా నలుగురు వేరు వేరు వ్యక్తుల నుండి 4,69,500 లకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడం వలన అట్టి నగదును సీజ్ చేయడం జరిగింది అని ఎస్సై లింబద్రి తెలిపారు. ఎస్ ఎస్ టి టీమ్ లో భాగంగా ఇంచార్జి బాపు, సరే శ్రీనివాస్, హెడ్ కాన్స్టేబుల్ డైవాకర్, కాన్స్టేబుల్ రవిలు ఉన్నారు. వీరిని సిఐ సైదారావు అభినందించారు.

## ఉర్వేత వారి వివాహా మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తనయుడు

**జైనూర్ ఏప్రిల్ 29 సూర్య మేజర్ న్యూస్**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యూ మండలం లోని పిట్టగూడా గ్రామంలో ఉర్వేత వారి పెళ్లి ఘనంగా జరిగింది.జడ్పీటీసీ అరుణ,ఎంపీపీ.భాగ్యలక్ష్మి,వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్,మండల అధ్యక్షులు లాల,ధర్మరావు,మాజీ సర్పంచ్లు ఆత్రం జలిమ్ షా,వీణబాయి,బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తనయుడు ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్ కుమార్‌లి బీఆర్ఎస్ నాయకులు జబ్బార్,ఆదివాసీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి వివాహా శుభాకాంక్షలు తెలియజేశారు.

### అల్ఫోర్స్ విద్యార్థులను అభినందించిన
## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

**నిర్మల్ ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్**

నాణ్యమైన విద్య ద్వారా విజయాలను నమోదు చేయడమే ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని శ్రీ జాదవ్ పరాశురాం డీఐఈఓ,నిర్మల్ కార్యాలయంలో అత్యుత్తమ మార్కులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను అభినందించిన సందర్భంగా మాట్లాడారు.చక్కటి ప్రణాళికతో విజయాలను చాలా సులువుగా సాధించవచ్చని తెలిపారు . తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు




కృషి చేసి ఘన విజయం సాధించాలని సూచించారు . ఇటీవల కాలంలో ప్రకటింపబడిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు – ఎంపీసీ ద్వితీయ సంవత్సరములో మరియా మహావీన్ 991 మార్కులు,బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ఎం. సాధన 989 మార్కులు, మరియు ఎంపీసీ మొదటి సంవత్సరంలో డి. సాహితి 467 మార్కులు, బీ. రుతిక 467 మార్కులు, ఎస్. హిమ బిందు 467 మార్కులు, ఎన్ శ్రీ భావన 466 మార్కులు, సిహెచ్ సంపద 466 మార్కులు,జే.నవ్యశ్రీ 466 మార్కులు బైపిసి మొదటి సంవత్సరంలో ఎస్. కవాల్ ప్రీత్ కౌర్ 437 మార్కులు, ఎం. ప్రీతి 437 మార్కులను సాధించి నిర్మల్ జిల్లాలో సంచలనం సృష్టించారని చెప్పారు. ఘన విజయాల పరంపరను కొనసాగింప చేస్తున్న అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు పూల మొక్కలను అందజేసి మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఇద్దరి ఎంపిక




**నిర్మల్ ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరు నిలపాలని జిల్లా క్రీడల అధికారి నఫీఖాన్ పేర్కొన్నారు. సోమవారం నిర్మల్లోని నిర్వహించిన జిల్లాస్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలకు ఆయన హాజరయ్యారు. 60-63కేజీల్లో బాలికల విభాగంలో కొండూరు రిషిక, 50-52కేజీల్లో ఇర్ఫాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా బాక్సింగ్ కార్యదర్శి చందుల స్వామి తెలిపారు.

## ఆత్మరక్షణ కోసం విద్యార్థులందరూ కరాటే నేర్చు కోవాలి

**నిర్మల్ ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్**

ఆత్మరక్షణ కోసం విద్యార్థులందరూ కరాటే నేర్చుకోవాలని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో ఝాన్సీ లక్ష్మీబాయి ఉచిత కరాటే వేసవి శిక్షణ శిబిరం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కరాటే ద్వారా సమాజంలో ఆత్మస్థైర్యం, ధైర్యంతో జీవించవచ్చన్నారు.



## తిరుమల తిరుపతి శ్రీవారి సేవలో సింగరేణి ఉద్యోగులు, భక్తులు



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్.**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కనులార దర్శించుకునేందుకు దేశంలోని సుదూర ప్రాంతాల నుండి దర్శనార్థం తిరుపతికి వచ్చే యాత్రికులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు సింగరేణిలో విధులు నిర్వహించే పలువురు ఉద్యోగులు, భక్తులు. తిరుమల తిరుపతి సన్నిధిలో ఆయన సేవలో పాలుపంచుకునే అవకాశం లభించిన ప్రతిసారి వెంకటేశ్వర స్వామి సేవలో తరిస్తూ తమ భక్తిని చాటుతున్నారు. సింగరేణిలో మందమర్రి ఏరియా జిఎం పిఏ గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ కుమార్, పోలు గీత సంపత్, దొమ్మెటి వందన విజయ్ టీం లీడర్ల సారథ్యంలో 2018 నుండి శ్రీవారి సేవలో తరిస్తూ, తోటి ఉద్యోగులను సైతం శ్రీవారి సేవలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. నిరంతరాయంగా శ్రీనివాసుడిని దర్శించి, తరించడానికి వచ్చే వారందరికీ క్యూ లైన్ లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, భక్తులకు భోజనం వడ్డిస్తూ, పలు విభాగాల్లో సంక్షేమ సేవలో పాలు పంచుకుంటూ దేవుడి సన్నిధిలో సేవలు అందించారు. శ్రీవారి సంక్షేమ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో డిప్యూటీ సూపరింటెండెంట్ అడిచర్ల పద్మ ప్రకాష్, అడిషనల్ సూపరింటెండెంట్ సత్య ప్రసాద్, వెల్ది ప్రభాకర్, దూడల శ్రీనివాస్, సీనియర్ స్టాఫ్ నర్స్ శివ పార్వతమ్మ, ఉదారి చంద్రమోహన్ గౌడ్, గోలి కుమార్, నరేష్, మిట్టపల్లి శ్రీనివాస్, మోరే పద్మ, శంకరయ్య తదితరులు సేవలో పాల్గొన్నారు.

## పారమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
### - సారంగపూర్ మండలం లోజోరుగా లోక్ సభ ఎన్నికల ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు.

**సారంగాపూర్ ఏప్రిల్ 29 సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. సారంగపూర్ మండలం చించోలి (బి) ,అడెల్లి ,సారంగపూర్ ,కౌట్ల (బి) గ్రామలలో సోమవారం లోక్ సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నేతలు స్వీకారం చుట్టారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేసే గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని అన్నారు. ఆగష్టు 15 లోపు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయంగా లబ్ధి పొందడానికి తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి పార్లమెంట్ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా ఆదివాసి గిరిజన మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని వచ్చే నెల మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సారంగపూర్ జెడ్పీటీసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ రాజమొహమ్మద్,ఎంపీపీ ఆడే సవిత చందు,రొడ్డ మారుతి,పవార్ రాజేష్ విలాస్ రావు ,వెంకట్రాంరెడ్డి ,పోతరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,దశరథ్ రాజేశ్వర్,ఆది, బోజా రెడ్డి,మసీర్ ,నక్క రాజన్న,సత్యపాల్ రెడ్డి ,రాథోడ్ ధన్ సింగ్ ,జాదవ్ ప్రకాష్,ఆడే లక్య,జాదవ్ దిలీప్,తదితరులు పాల్గొన్నారు.



## నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్, బెల్లంపల్లి వాస్తవ్యుడు తాటిపాముల నాగయ్య ఇటీవల మృతిచెందగా, సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆయన నివాసంలో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మైనింగ్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రవంతి అనిల్ నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగయ్య చిత్రపటానికి



పూలమాలు వేసి,ఘనంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి జీవన్ కుమార్, వద్నాల శ్రీనివాస్, సోత్కు సుదర్శన్, కొండగొర్ల వేదప్రకాష్, గోపతి రాజయ్య, దీకొండ రాజలింగు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ అసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**అసిఫాబాద్ ప్రతినిధి 29 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేసిన అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ సక్సేన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ అబ్జర్వర్ రివ్యూ సమావేశం లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ముందు రోజు ఎన్నికల రోజు, స్ట్రాంగ్ రూమ్ కేంద్రం వద్ద బందోబస్తు భద్రత ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అబ్జర్వర్ వివరించడం జరిగింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఫ్రీ అండ్ ఫెయిర్ పద్ధతిలో ప్రజలు తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వినియోగించుకొనే విధంగా,ఎలాంటి అవాంఛానియ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు,డబ్బు,మద్యం,గంజాయి, ప్రలోభాలకు గురిచేసే ఎలాంటి వస్తువులు అక్రమ రవాణా చేయకుండా ముందస్తు చర్యలలో భాగంగా చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్నటువంటి డబ్బు, మద్యం, ఇతర నగదు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్, రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ చేయడం జరిగిందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ పోలీసులతో కూబింగ్ ఆపరేషన్లు, ఏరియా డామినేషన్, ప్రాణహిత సరిహద్దు ప్రాంతం,ఫెర్రి పాయింట్స్ ప్రాంతాలలో కూంబింగ్ పెట్రోలింగ్ నిర్వహణ,సరిహద్దు రాష్ట్ర,జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశంల నిర్వహణ, గ్రామాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ, ఆర్ఓపి., కల్వర్ట్ చెకింగ్స్, ఆకస్మిక వాహన తనిఖీలు,కళా బృందం వారిచే ప్రజలకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించడం, పోలీసులు మీ కోసమే ఉందని భరోసా కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని వారికి వివరించారు. అసిఫాబాద్ జిల్లా పరిధిలో గ్రామాలలో, పట్టణాల్లో కేంద్ర సాయుధబలగాలు జిల్లా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అబ్జార్వరైతెలియజేశారు.తదనంతరం ఇంటర్ డిస్టిక్ బార్డర్ చెక్పోస్ట్ రేపెల్లెవాడను అబ్జర్వర్ కలిసి ఎస్పీ తనిఖీ చేశారు. అబ్జర్వర్ మాట్లాడుతూ తనిఖీ చేయనప్పుడు పాటించవలసిన జాగ్రత్తలను సిబ్బందికి తెలియజేశారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని - పల్లెరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్.**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణపూర్ పట్టణంలోని 14 &15వ వార్డులలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది,ఈ ప్రచారంలో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంటింటికి వివరిస్తూ ప్రచారంలో తెలియజేయడం జరిగింది,స్వర్గీయ (కాకా) వెంకటస్వామి,వినోద్,వివేక్ పెద్దపెల్లి పార్లమెంట్లో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ గడ్డం వంశీకృష్ణ అత్యధిక మెజారిటీతో గెలుపించవలసిందిగా ప్రజలను కోరటం జరిగింది,ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, కనకం వెంకటేశ్వర్లు, ఆకుల రాజయ్య, సంఘ బుచ్చయ్య, బింగి శివ కిరణ్, ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్ , మోకానపల్లి రామకృష్ణ ,అఫ్జల్ లాడెన్, పలిగిరి కనకరాజు, పుల్లూరి కళ్యాణ్, ఉప్పులపు సురేష్, సంగ రవి, దాసరపు సత్యపాల్ రాం సాయి, నల్లూరి రాజు కుర్మా సురేందర్,వేల్పుల సత్యం ,ఆకుల వెంకటస్వామి,బైరా మల్లేష్, కుర్మా దేవేందర్ , వేల్పుల మల్లేష్ ,మునుపోజు భాస్కర్ , పెగడపల్లి వసంత్ , పోగుల లచ్చయ్య, గోళ్ల మల్లేష్,కుమ్మరి రవి ,మినుముల రాజేశం, లంక రాజేష్ , మహిళ నాయకురాళ్లు పుష్ప,శారద,దీపా సునీత,సృజన, కమల, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వివేకానంద్ రాజేంద్ర జధావర్ , జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసారు. తదనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో ఎస్పీ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ కేంద్రం వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అబ్జర్వర్కి తెలపడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకుంటున్నటువంటి అన్ని భద్రత చర్యల గురించి వారికి వివరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లాలో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అబ్జర్వర్ వివరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలలో భాగంగా ఆరు చెక్పోస్టును ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్నటువంటి డబ్బు, మద్యం, ఇతర నగదు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు బైండోవర్ చేయడం జరుగుతుందని వారికి వివరించారు. ప్రతిరోజు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, అలాగే గ్రామాలలో, పట్టణాల్లో కేంద్ర సాయుధబలగాలు జిల్లా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా స్పెషల్ పార్టీ గ్రేహౌండ్స్ దళాలతో నిరంతరం కూంబింగ్ ఆపరేషన్ గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.



## -బీజేపీ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం -మాజీ ఎంపీ రాథోడ్ రమేష్



**పెంబి, ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్:**

రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి గేదం నగేష్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, బీజేపీ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ రాథోడ్ రమేష్ అన్నారు. ఆదివారం పెంబి మండల కేంద్రంలో గడప గడప ప్రచారం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా ఇప్పటికి ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు హామీలకే పరిమితం అవుతాయని బీజేపీ పార్టీ అభివృద్ధి చేసి చూపిస్తుందని అన్నారు. కేంద్రం ప్రభుత్వ విధానాలతోనే ఈ రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయని ఫసల్ యోజన లాంటి అనేక పథకాలతో ప్రజలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు రైతులు అందరు కష్ట పడి పని చేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పుప్పాల రవి, మాజీ ఎంపీపీ సల్ల రామేశ్వర్ రెడ్డి,ఎస్సి మోర్చా అధ్యక్షులు బాపూరావు, ఎస్టీ మోర్చా అధ్యక్షులు ప్రకాష్, పార్టీ జనరల్ సెక్రటరీలు సుదర్శన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ ను బారి మెజారిటీతో గెలిపించండి



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్.**

పెద్దపెల్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని దుకాణ సముదాయాలు, పలు కాలనీలలో కార్యకర్తలు కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, మేడిపల్లి సంపత్, మద్ది శంకర్, మేడిపల్లి మల్లేష్, మొగురం శ్రీనివాస్, కనకం రవీందర్, లక్ష్మణ్, రాంచందర్, సీపెల్లి సాగర్, తొగరి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మే డే విజయవంతం చేయాలి

**నిర్మల్ ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్**

కార్మికుల దినోత్సవం మే డే విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. మే 1వ తేదీన కార్మికవర్గం 138వ మే డేను పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 42 చట్టాలను రద్దు చేసిందని మండిపడ్డారు.ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 30 ఏప్రిల్ 2024

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులను మే 31 లోగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే,



**రెబ్బెన, 29 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే,అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి రెబ్బెన మండలంలోని ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ రెబ్బెన ఎంపీపీఎస్ ఎడవెల్లి కాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా జరుగుతున్న అత్యవసర,నిర్వహణ పనులను పనుల నాణ్యతను పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్సీ కాలనీ రెబ్బెనలో తాగునీటి వసతి సౌకర్యంలో భాగంగా ఏర్పాటుచేసిన స్టెయిన్ లెస్ స్టీల్ వాష్ బేసిన్ మరియు బ్యాటరీ ఆఫ్ టాప్స్‌ను పరిశీలించడం జరిగింది.దీని నిర్మాణం వలన సమయము,నిధులు ఆదా అవుతాయని తెలపడం జరిగినది.తాగునీటి వసతికి కేటాయించిన బడ్జెట్లో ఆదా అయ్యే డబ్బుల ద్వారా పాఠశాలలో మరొక తరగతి గదికి విద్యుదీకరణ బడ్జెట్ మంజూరు కానప్పటికీ పాఠశాల,విద్యార్థుల అవసరం రీత్యా తాగునీటి వసతి నకు కేటాయించిన బడ్జెట్లో ఆదా అయ్యే డబ్బులను ఇంకొక్క తరగతి గదిలో విద్యుదీకరణ సౌకర్యము కల్పనకు వాడాలని అలాగే మరమ్మత్తుల కొరకు బడ్జెట్ మంజూరి కానప్పటికీ పాఠశాల యొక్క అవసరం రీత్యా కిచెన్ షెడ్ పైకప్పు నీటి లీకేజీ సమస్యను పరిష్కరించడానికి కెమికల్ ట్రీట్మెంట్‌ను చేపట్టాలని,వంటగదిలో అవసరమైన రిపేర్లు చేపట్టాలని, పాఠశాలకు గేటును అమర్చాలని, టాయిలెట్ యొక్క ఎత్తును పెంచి బాలురు వాడుకునే విధంగా టాయిలెట్‌కి తలుపులు అమర్చి తగు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ ఆదేశించడం జరిగింది.పాఠశాల యొక్క వాస్తవిక అవసరాలను పరిగణనలోకి తీసుకొని అంచనా వ్యయాలను తయారు చేయాలని, పాఠశా లకు అన్ని మాలిక వసతులను సమకూర్చాలని అసిస్టెంట్ ఇంజనీర్ ఖాద్రి ను ఆదేశించడం జరిగినది.పాఠశాలల్లో బోర్వెల్ లేదా హ్యాండ్ పంపు ఉన్నచోట సబ్మెర్సిబుల్ మోటర్‌ను అమర్చి నీటిని గది పైన ఏర్పర్చిన ట్యాంకులోకి పంపించి బ్యాటరీ ఆఫ్ టాప్స్ ద్వారా త్రాగునీటి వసతి కల్పించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజన్న ఆదేశించడం జరిగింది.బోర్ వెల్ లేదా హ్యాండ్ పంపు లేని చోట మాత్రమే నీటి సంపును నిర్మించాలని,బోర్వెల్ లేదా హ్యాండ్ పంపు లేని చోట మాత్రమే సంపు నిర్మాణం చేపట్టాలని ఎందుకంటే సంపు నిర్వహణ కొంత శ్రమతో కూడుకున్నదని ఇంజనీరింగ్ అధికారులకు మార్గనిర్దేశనం చేయడం జరిగింది.ఈ పర్యటనలో జిల్లా అదనప కలెక్టర్ దీపక్ తివారి,డిఆర్‌డిఓ.సురేందర్,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి భరత్ కుమార్,మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి,నోడల్ అధికారి వెంకటేశ్వర్లు తహసిల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిఆర్‌డిఓ. సిబ్బంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దుబాయిలో మచ్కల్ వాసి గుండెపోటుతో మృతి



సాయన్న ( ఫైల్ ఫోటో)

**ముధోల్, ఏప్రిల్29,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామానికి చెందిన మల్లెపూల సాయన్న (37) అనే వ్యక్తి దుబాయిలో గుండె పోటుతో గురువారం మృతి చెందాడు. ఆయనకు తానూరు మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన పోశెట్టి-పోసాని దంపతుల రెండవ కూతురు జ్యోతితో 2007లో వివాహము జరిగింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పొట్టకూటికోసం తొమ్మిది సంవత్సరాలు దుబాయ్ కి వెళ్ళాడు. ఈనెలలో 25 తేదిన ఇండియాకు వచ్చి ఇళ్ళు కట్టుకోవాలని అనుకున్నాడు. అకస్మాత్తుగా గుండెపోటుతో దుబాయ్‌లో మృతి చెందాడు. సోమవారం మచకల్ లో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామములో అందరితో ఆత్మీయంగా ఉండేవాడని, చిన్న పిల్లలు రోదనలు పలువురిని కంట తడి పెట్టించాయి. ప్రభుత్వ పరంగా మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్

### ...అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



**కాగజ్ నగర్, 29 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (హరిజన వాడ), మండలంలోని జంబుగ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను బుధవారం ఉదయం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పన కోసం చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. పనులను నాణ్యత తో నిర్ధారించిన గడువు లోగా పూర్తి చేయాలని ఆయన టీఎస్ ఈడబ్ల్యు ఐడీఎస్ ఏఇ శరత్ ను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ, మున్సిపల్, విద్యశాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షల్లో తప్పితే జీవితం ఆగిపోదు

### - గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు డా. చాతరాజుల దుర్గాప్రసాద్



**ముధోల్, ఏప్రిల్29,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే నిరాశ చెందవద్దని, పరీక్షల్లో తప్పితే జీవితం ఆగిపోదని, మళ్ళీ రాసి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సోమవారం ముధోల్ మండల గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు డా. చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. పదవ తరగతి పరీక్షలు విడుదల కానున్న నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతిలో ఎవరైనా విద్యార్థి ఫెయిల్ అయితే అధైర్య పడకుండా వార్షిక పరీక్షలకు సప్లిమెంటరీ రూపంలో మరో అవకాశం ఉంటుందని అన్నారు. ప్రాణానికి తప్పప్రతి విషయంలో మరో అవకాశం వస్తూనే ఉంటుందని, ఒత్తిడికి లోనుకాకుండా మానసికంగా ఇబ్బంది పడకుండా అవేశపూరిత నిర్ణయాలు తీసుకోకూడదని పరిష్కార మార్గాలు ఎంచుకోవాలని అన్నారు. తమకు ఎలాంటి సూచనలు కావాలన్న ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 14416 ఏర్పాటు చేసిందని అన్నారు. కుటుంబ సభ్యులకు చెప్పేందుకు సమస్య ఉంటే నేరుగా చరవాణి ద్వారా సంబంధిత సంఖ్యను సంప్రదించి సలహా తీసుకోవచ్చని దింతో మీ ఒత్తిడి నుంచి బయట పడేందుకు తప్పనిసరిగా అవకాశం ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా ఎవరు తమ పిల్లల్ని మార్కులు తక్కువగా వచ్చాయని నిరాశ పర్చకుండా ధైర్యం చెప్పాలని సూచించారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ముధోల్, ఏప్రిల్29 ,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాయ్ పూర్ కాండ్లిలో నూతనంగా నిర్మించిన బిరప్ప ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణ మహొత్సవ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, బాసర మండల జెడ్పిటిసి వసంత రమేష్,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**ముధోల్:29ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని తరోడా, ముద్గల్, సరస్వతి నగర్ గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కకు మద్దతు తెలిపి చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలు మాయమాటలని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మే 13వ తేదీన ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, మాజీ సర్పంచ్ లు మహిబుబ్, ఆరిఫ్, హన్మంతరావు, సాహెబ్ రావు పటేల్, మనోహర్, హెూలీత్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## మోహన్ రావు పటేల్ వాహనం తనిఖీ

**ముధోల్, ఏప్రిల్29 ,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా సోమవారం సాయంత్రం లోకేశ్వరం మండలం రాయ్ పూర్ కాండ్లి నుంచి భైంసాకు తిరిగి వస్తున్న క్రమంలో దెగాం గ్రామ సమీపంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావు పటేల్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ పోలీసుల విధులలో భాగమైన వాహన తనిఖీకి ఎటువంటి ఆటంకం తెలుపకుండా పోలీసు వారికి సహకరించినట్లు చెప్పారు. ఎన్నికల నియమావళిలో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## మూడో సారి నరేంద్ర మోడీనీ ప్రధాన మంత్రిని చేయండి

### - బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్.**

రానున్న లోకసభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఎంపీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా నిలిచి, మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయ్యేలా ప్రజలందరూ బిజెపి కి సహకరించాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు రాంటెంకి దుర్గరాజు కోరారు. బుధవారం బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని బురదగూడెం, శాంతినగర్ లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ కమలం గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు దుర్గం సందీప్ కుమార్, మహిళా నాయకురాలు కొత్తపెల్లి రమ్య, మయూరి, నాయకులు లక్ష్మణ్, రాంటెంకి ప్రకాష్, బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### హిమాన్య కూచిపూడి నాట్య నిలయం ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్.**

హిమాన్య కూచిపూడి నాట్య నిలయం గురువు ఎల్.మోహిని ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలను రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాలెంట్ డాన్స్ అకాడమీ కొరియోగ్రాఫర్ సునార్కర్.రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనతో నృత్య ప్రదర్శన కూడుకున్నదని, వివిధ నృత్య రూపాల ప్రాముఖ్యతను సంక్షిప్తంగా వివరించారు. నృత్యం వలన శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు అనేక ఆరోగ్య కరమైన లాభాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం అకాడమీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నృత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ డాన్స్ అకాడమీ అసిస్టెంట్ మాస్టర్ ఆంజన్ సాయి, విద్యార్థుల తల్లి తండ్రులు మంజుల గోడిశేల.రాజేష్, ఉదయ్ కుమార్, రమ్య, శ్రీధర్, లావణ్య, రేణుక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్ :**







లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), బెల్లంపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, మంచిర్యాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్), చెన్నూర్ ఎన్నికలరిటర్నింగ్ అధికారి డి.చంద్రకళతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్,కౌంటింగ్ కార్యక్రమాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బంది తలెత్తినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, ఫారం-12డి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 227, 003 - బెల్లంపల్లి (ఎస్.సి.)శాసనసభ నియోజకవర్గంలో 227, 004 - మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్ల పనితీరు వివరించడంతో పాటు పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఫారములు నింపే విధానంపై అవగాహన కల్పించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ విధులలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే ఈ నెల 30, మే 1 తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్4న కౌంటింగ్ కార్యక్రమాలు ఉన్నందున అధికారులు ఎన్నికల సంబంధిత ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమకు అందించిన హ్యాండ్బుక్కు పూర్తిగా చదవాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బంది తలెత్తినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి 2 గం.లకు పోలింగ్ శాతాన్ని సెక్టార్ అధికారులకు అందించాలని, 17సి, కంట్రోల్ యూనిట్ డిస్ప్లే, 170,పి.ఓ. డైరీ లలో నమోదు చేసే వివరాలలో తేడాలు ఉండకూడదని, పోలింగ్ జరిగే 90 నిమిషాల ముందు ఇద్దరు పార్టీ అభ్యర్థుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని, పార్టీల ఏజెంట్లు కూడా మాక్ పోలింగ్లో పాల్గొనవచ్చని, అన్ని పార్టీలకు ఓట్లు పోల్ అయ్యేలా చూడాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున సాయంత్రం 4 గం.ల లోపు పోలింగ్ కేంద్రంలో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, ఏజెంట్ల సమక్షంలో పోల్ ప్రక్రియ ముగించాలని, ఏదైనా సమస్య ఉన్నట్లయితే సెక్టార్ అధికారులకు తెలియజేయాలని, పోలింగ్ రోజున ఈ.వి.ఎం. మార్చవలసినప్పుడు సెక్టార్ అధికారి అనుమతితో మాత్రమే చేయాలని, పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఫెసిలిటేషన్ సెంటర్లో మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు హరికృష్ణ, మధు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్ల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీర్

**మంచిర్యాల,ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

మే 1వ తేదీ నుండి నిర్వహించనున్న వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల వారిగా 20 శిబిరాలలో గ్రామీణ ప్రాంతాల వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి శిబిరాలను ఎంపిక చేయడం జరిగిందని, మొత్తం 10 శిబిరాలలో గ్రామీణ క్రీడాకారులకు తర్ఫీదు నిచ్చి రాష్ట్ర, జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న సీనియర్ క్రీడాకారులు, వివిధ క్రీడా సంస్థలు, పి.ఈ.టి.ల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. 1 నుండి 10 వరకు శిక్షకులకు గౌరవ వేతనం 4 వేల రూపాయలు, క్రీడా పరికరాలతో పాటు ధృవపత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో 5 మంది శిక్షకులకు డి.ఎస్.ఎ. నుండి క్రీడా సామాగ్రి, ధృవపత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9963539234, 9866458725, పట్టణ శిబిరాలు, క్రీడా సంస్థల బాధ్యులు ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్, 9963539234లో సంప్రదించవచ్చని తెలిపారు.

## రాయపూర్ కాండ్లీలో ఘనంగా బీరప్ప పండగ



**లోకేశ్వరం,ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలో సోమవారం బీరప్ప నూతన మందిరం నిర్మించి, భక్తులు భక్తిశ్రద్ధలతో బీరప్ప పండుగని ఘనంగా జరుపుకున్నారు.మహిళలు మంగళ హారతులతో పూజలు నిర్వహించి, రక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆడపడుచులు, పిల్లలు గ్రామస్తులు అలాగే గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. నూతనంగా నిర్మించిన బీరప్ప మందిరంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ప్రయణ ప్రాంగణములో మహిళలకు తప్పని తిప్పలు

**కుభీర్,ఏప్రిల్ 29,సూర్య మేజర్ న్యూస్**

కుభీర్ బస్టాండులో మహిళలు మూత్రశాలలు,మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకరావాలని ,అవి నిరుపయోగంగా వుండడంతో మహిళలు అనేక అవస్థలకు గురవుతున్నారని వీటిని వెంటనే పరిష్కారించాలి టిఎస్ఆర్టిసి భైంసా డిపో మేనేజర్కి గతంలో డిసెంబర్ 19-2023,19 మార్చి 19, 2024 రెండు పర్యాయములు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మెన్ సాప పండరి వినతి పత్రములు అందచేసి నిరూపయోగంగా తాళాలు వేసి వున్న బాత్రుంలను వెంటనే ఉపయోగంలోకి తీసుకరావాలని కోరగా,మేనేజర్ నెలలోపే టెండర్లు వేసి బాత్రుంలను వాడుకలోకి తీసుకవస్తామని హామి ఇచ్చారు.కాని ఈ మాటలు కేవలం హామీలకు,పత్రములకు మాత్రమే పరిమితమవుతున్నాయని మహిళల తిప్పలు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని,ఈ విషయంలో డిపో మేనేజర్ విఫలమయ్యారని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మెన్ సాప పండరి తెలియచేస్తు,ఇప్పటికైన మహిళల రోధనలను అర్థం చేసుకోవాలని కోరడం జరిగింది.

